253) ధన్యాసి

ప॥ వేసవి యెండలుండునా వేరె వాన కాలానకు। పాసిన కాకలు రతి పచరించవచ్చునా॥

చ॥ పేరబెట్టితే వలపు పెరుగువంటిదెపో। కేరి కాచబోతే విరిగిపోవుగాని।
గారవించే రమణుని కతలకులోగానీ। దూరబొయ్యేవుగనక తుత్తుమురౌ మనసు॥

చ॥ చవిగొంటే తమకము చక్కెరవంటిదె పో। కవవాసితే అట్టె కారమౌగాని।
నవకపునాయకుని నవ్వులెల్లా జేకొనవే। తివిరేరుగనక పై తీగె సాగు చలము॥

చ॥ పనిగొంటే జవ్వము బంగారువంటిదెపో। దినములు దొచ్చితే వన్నెదీసుగాని।
యెనసెను శ్రీవేంకటేశుడు నిన్నింతలోనే పెనగేవు గనక ముప్పిరి గొను బీరము॥